www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 142 | మంగళవారం | 08 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4


**అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పాదయాత్ర కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా**



3

## హామీ ఇస్తున్నా.. జైలుకెళ్లేందు సిద్ధం

**– రాష్ట్రంలో టీచర్ ఉద్యోగాలు కోల్పోయిన వారికి మద్దతుగా నిలుస్తా**


తొలిఅడుగు, కోల్‌కతా, ఏప్రిల్ 07: సుప్రీంకోర్టు తీర్పుతో టీచర్ ఉద్యోగాలు కొల్పోయిన వారి గౌరవాన్ని కాపాడేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగాలు కోల్పోయిన వారికి తాను మద్దతుగా నిలుస్తానన్నారు. అర్హులైన అభ్యర్థులు టీచర్ ఉద్యోగాలను కోల్పోవడాన్ని తాను అనుమతించనని పేర్కొన్నారు. అయితే వీరికి మద్దతుగా నిలిచినందుకు ఎవరైనా తనను



2

## భారత్ సహా 13 దేశాల వీసాలు తాత్కాలికంగా నిషేధం


తొలిఅడుగు, న్యూఢిల్లీ : సౌదీ అరేబియా హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులు, ఉమ్రా సందర్శకులకు 2025 సీజన్‌లో కీలకమైన మార్పులు ప్రకటించారు. ఈ ఏడాది హజ్ యాత్ర దగ్గరపడుతుండటంతో సౌదీ అరేబియా.. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ సహా ఇతర 11 దేశాల పౌరులపై వీసా నిషేధం విధించింది. ఈ నిర్ణయం 2025 జూన్ నెల మధ్య వరకు అమల్లో ఉంటుంది. హజ్ 2025 సీజన్ సందర్భంగా భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇరాక్, నైజీరియా, జోర్డాన్, అల్జీరియా, సూడాన్, ఇథియోపియా, ట్యునీషియా, యెమెన్, మొరాకో వంటి 14 దేశాలకు చెందిన పౌరులపై వీసా నిషేధం



అమలులోకి వచ్చింది. దీంతో, ఈ దేశాలకు చెందిన వ్యక్తులు ఉమ్రా, వ్యాపార లేదా కుటుంబ సందర్శన వీసాలు పొందడానికి ఇప్పుడు తాత్కాలికంగా

2

## ఏపీలో విషాదం



**రోడ్డు ప్రమాదంలో హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దుర్మరణం**

తొలిఅడుగు, అమరావతి : ఏపీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హంద్రీనీవా కెనాల్ (హెచ్ఎన్ఎస్) పీలేరు యూనిట్–2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ (50) మృతి చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలు అవ్వగా.. ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

2

## పెట్రో ధరలపై డోంట్ వర్రీస్




తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంచుతూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జనం పెట్రోల్ బంకులకు బారులు తీరుతు న్నారు. రేపటి నుంచే

2

# విద్యార్థులపై కేసుల ఎత్తివేత

- వర్సిటీ క్యాంపస్ నుంచి బలగాల ఉపసంహరణ
- రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థుల విడుదలకు చర్యలు
- ఫేక్ ఫోటోలు, వీడియోల ప్రచారంపై కేసులు తప్పవు
- వర్సిటీ టీచర్లతో భేటీ అనంతరం భట్టి కమిటీ నిర్ణయం



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విషయంలో ప్రభుత్వం కొన్ని ఉపశమన చర్యలు చేపట్టింది. సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులను చల్లబర్చే నిర్ణయాలు తీసుకుంది. కంచ గచ్చిబౌలి స్థలం విషయంలో ఉద్యమించిన విద్యార్థులపై నమోదైన కేసులను సోమ వారం ఉపసంహరించింది. యూనివర్సిటీలోని పోలీసు బలగాలను కూడా ఉపసంహ రించుకుంది. అయితే కృత్రిమ మేధ(ఏఐ) ఆధారంగా తప్పుడు (ఫేక్) ఫోటోలు, వీడియోలు ప్రచారం చేసిన వారిపై మాత్రం కఠినంగా వ్యవహ రించాలని నిర్ణయించింది. అలా ంటి ఫొటోలు, వీడియోలను రూపొందించి ప్రచారం చేస్తున్న వారు ఎవరైనా, వారి వెనుక ఎంతటి వారున్నా ఉపేక్షించవద్దని,




అందరిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని పోలీసు ఉన్న తాధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల కమిటీ సచివాయ వర్సిటీ ఉపాధ్యాయు లతో, ప్రజాసంఘాల ప్రతిని ధులతో సమావేశమైంది. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబులతో పాటు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి, న్యాయశాఖ అధికారులు కూడా హాజరయ్యారు. వర్సిటీ అధ్యాపకుల సంఘం, పౌర సంఘాల

2

## హెచ్‌సీయూ భూములపై హైకోర్టులో విచారణ




తొలిఅడుగు, హైదరాబాద్ : హెచ్‌సీయూ భూ వివాదంపై ఈరోజు (సోమవారం) హైకోర్టులో విచారణ వాయిదా పడి ంది. ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లో గా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో.. తదుపరి విచారణ

2

## రహదారులకు భూమి ఇవ్వండి

**సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ**



తొలిఅడుగు, హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నిర్మించనున్న, నిర్మిస్తున్న జాతీయ రహదారులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కోరారు. భూ సేకరణ ప్రక్రియపై వ్యక్తిగతంగా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం లేఖ రాశారు. “రాష్ట్రంలో 2,500 కి.మీ.

2

## ఉదయం ఎండ .. సాయంత్రం వాన

**– రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితి – పలు జిల్లాల్లో గాలి వాన బీభత్సం**



తొలిఅడుగు డెస్క్ : రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతుండగా, సాయంత్రం ఉన్నట్టుండి వాతావరణం చల్లబడి వర్షం కురుస్తోంది. సోమవారం నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 42.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైంది. కాగా, మధ్యాహ్నం నుంచి మహబూబాబాద్, హనుమకొండ, వరంగల్, జనగామ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. ఖమ్మం జిల్లాల్లో వడగళ్ల వాన కురవడంతో మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. మరోవైపు దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రాగల 48 గంటల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మంగళ, బుధవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలియజేశారు. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడే అవకాశం లేదని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు.

## ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే లక్ష్యం



2

## మోగనున్న సమ్మె సైరన్



తొలిఅడుగు, హైదరాబాద్ : ఆర్టీసీ ఉద్యోగు లకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి

2

# బిజెపి ఆధ్వర్యంలో గాం చలో

**- సన్న బియ్యం ముమ్మాటికీ కేంద్రానివే.. - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది:- ఏప్రిల్ 07 : పెగడపెల్లి: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెగడపల్లి బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నంచర్ల గ్రామంలో గాం చలో కార్యక్రమంలో భాగంగా నంచర్ల గ్రామంలోని చౌకదారుల దుకాణం వద్ద బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ ఉచిత రేషన్ బియ్యం పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రములోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేస్తుందని దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో బియ్యం మాత్రమే ఇచ్చి అన్ని తామే ఇచ్చినట్టు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సారపాకలో ముఖ్యమంత్రి మరియు మంత్రులందరూ తిన్న సన్న బియ్యం బువ్వ మోడీ గారి ఇచ్చిన సన్న బియ్యమేనని అన్నారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు మరియు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మరి సన్న బియ్యం దేశం అంతట ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారని దీనికి భారతదేశంలో విభిన్న సంస్కృతులు కలిగిన జీవన విధానం ఉందని ఒక్కొక్క రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రజల ఆహారపు అలవాట్లు ఒక్కొక్క రకంగా ఉన్నందున ఆ రాష్ట్ర ప్రజల దైనందిన జీవనంలో ఏవి అవసరమో గుర్తించి ఆయా దినుసులను కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా గోధుమ పంటకు సంబంధించి ఆహారపు పదార్థాలు తింటారు కాబట్టి ఉత్తర భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా గోధుమలు పంపిణీ చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో బియ్యం ఎక్కువగా తింటారు కాబట్టి బియ్యం పంపిణీ చేస్తుందని ఈ విషయాలు తెలియకుండ వాస్తవాలను పక్కదారి పట్టించడానికి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం వారి విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి నాయకులు సాయిల్ల తిరుపతి, కోట మల్లేశం,జక్కుల హరీష్, తడగొండ అంజి, కూన సాగర్,చేపూరి సురేష్, ఎదులాపురం సతీష్, చింతపండు రమేష్, పెద్ది బీరయ్య, శివ తదితరులు పాల్గొన్నారు..

# పులిహోర, బట్టర్ మిల్క్ మరియు ప్యాకెట్లు వితరణ



తొలిఅడుగు, భద్రాచలం ఏప్రిల్ 6 : భద్రాద్రి జిల్లా భద్రాచలం శ్రీరామ నవమి పర్వదినం మరియు పట్టాభిషేకం పర్వదినాల సందర్భంగా భద్రాచలం విచ్చేస్తున్న భక్త మహాశయులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ శ్రీరాముని ఆశీస్సులు అందరికీ కలిగి ఉండాలని, భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భక్తుల దాహార్తి తీర్చడం కోసం సుమారు 15,000మంది భక్తులకు బట్టల మిల్క్ ప్యాకెట్లు,, పులిహోర, వాటర్ ప్యాకెట్లు ఆదివారం మరియు సోమవారం నాడు పంపిణీ చేయుట జరిగింది. ఈ విధమైన కార్యక్రమం చేయడంలో పాల్గొనడం మాకు ఎంతో సంతోషంగా ఉందని, ఇదేవిధంగా ఆ రాముడి ఆశీస్సులతో భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమం %ుజ% ఆధ్వర్యంలో భద్రాచలం మహిళా సమితి మహిళలు చే బట్టర్ మిల్క్, పులిహోర, వాటర్ ప్యాకెట్లు యాత్రికులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ుజ% యాజమాన్యం వారు, కమిటీ వారు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే "పాయం"

**- పేదింటి బిడ్డలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న ప్రజాప్రభుత్వం**

తొలిఅడుగు, ఏప్రిల్ 07 : నియోజకవర్గ పరిధిలోని, ఆళ్లపల్లి మండలం అనంతోగు పంచాయతీనందు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయా మండల అధికారులు, నాయకుల సమన్వయంతో ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బండ్లగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ప్యాట రాజు

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 07 : లింగాల ఘన్పూర్ మండలంలోని బండ్లగూడెం గ్రామంలో ప్యాట రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి వైద్య నిపుణులు పుష్పగిరి హాస్పిటల్ వెస్ట్ మారడపల్లి శాఖ మరియు సిఎల్ఆర్ డెంటల్ జనగామ శాఖ వారు సముక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య సేవలు అందించారు.కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బండ్లగూడెం గ్రామంలో దాదాపుగా 70 మందికి కంటి పరీక్షలు చేయగా 10 మందికి కంటి ఆపరేషన్లు చేయవలసిన అవసరముందన్నారు. త్వరలో వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ చందర్, డాక్టర్ నికిత అదేవిదంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్వేతా వైద్య శిబిరం నిర్వాహకుడు ప్యాట రాజు ,గ్రామ మాజీ సర్పంచ్ కాటం విజయ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజవంతం చేసిన గ్రామ ప్రజలకు అధికారులకు,వైద్య సిబ్బందికి రాజు ధన్యవాదాలు తెలిపారు.





# సీఎండీ ని మర్యాదాపూర్వకంగా కలిసిన మణుగూరు భీమ్ సేన ప్రెస్ క్లబ్



**- అభినందన సభకు విచ్చేసిన సీఎండీ ఏన్. బలరాం నాయక్ ఐఆర్ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన భీమ్స్ సేన ప్రెస్ క్లబ్ సభ్యులు**


**- ఘనంగా సత్కరించిన భీమ్ సేన అధ్యక్షుడు పూనెం రమేష్ - కోశాధికారి కర్నె బాబూరావు**

తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 07 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ సోమవారం నాడు నిర్వహించిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్ ఐఆర్ఎస్ ని ఓసి టు నూతన సైట్ ఆఫీస్ దగ్గర జరిగిన సభను ఉద్దేశించి 2024 - 25 సంవత్సర నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం 127 లక్షల టన్నులు సాధించిన మణుగూరు ఏరియా కార్మికులకు కార్మిక సంఘాలకు ట్రేడ్ యూనియన్ నాయకులకు సూపర్వైజర్లకు అధికారులకు శుభాభినందనలు తెలియజేసిన ఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్. ఇదేవిధంగా అంకితభావంతో పనిచేసే మణుగూరు ఏరియా ఉత్పత్తి, ఉత్పత్తి కథలో ముందందు ఉండాలని సూచించారు. అనంతరం కార్మికులతో కలిసి క్యాంటీన్లో టిఫిన్ చేశారు, నూతనంగా చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశాడు. ఈ సందర్భంగా మణుగూరు భీమ్ సేన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీఎండీ బలరాం నాయక్ ఐఆర్ఎస్ ని ఘనంగా సన్మానించారు.

# జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తదానం

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 07 : జనగామ అమ్మ ఫౌండేషన్ పిలుపుమేరకు జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా కాన్రాజు రవి,నక్క వాని గూడెం గ్రామం బచ్చన్నపేట మండలం 9వ సారి రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తనిధి ఏర్పాట లక్ష్యంగా జనగామ జిల్లా ఆసుపత్రిలో మరియు మాతా శిశు ఆసుపత్రిలో యాక్సిడెంట్ అత్యవసర ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం ఉంటుంది జనగామ జిల్లా ఆసుపత్రిలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేయవలసిందిగా పిలుపుమేరకు ఈరోజు కాన్రోజు రవి రక్తదానం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు ప్రతి ఒక్కరు రక్తదానం చేయవలసిందిగా కోరుతూ ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవలసిందిగా ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో రమేష్ కుర్మా,హాస్పటల్ సిబ్బంది పూర్ణచందర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు





GOVERNMENT OF TELANGANA
BLOOD CENTRE
GOVERNMENT GENERAL HOSPITAL, JANGAON, T.S.

Certificate of Appreciation

Sri / Smt. / Kum. K. Ravi
S/D/W of Kondaiah
R/o Bachannpet
Occu. Agriculture voluntarily donated blood on this day..........

We, on behalf of Government of Telangana, Blood Centre, Government General Hospital, Jangaon convey our thanks for your noble deed, which will be emulated by many other public spirited persons like you.

Give the gift of Life - Donate Blood

MEDICAL OFFICER
Blood Centre
Govt. General Hospital
Dist. Jangaon, T.S.

SUPERINTENDENT
Govt. General Hospital
Dist. Jangaon, T.S.

Blood Donor No. 464 Camp : G.G.H Jangaon

# గంజాయి విక్రయిస్తూ సేవిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన ములుగు ఎస్ఐ విజయ్ కుమార్

తొలిఅడుగు, ఏప్రిల్ 07 : 06.04.2025 రోజు సమయం 12.00, 16.00 గంటలకు మద్యలో కొంత మంది వ్యక్తులు ములుగు మండలం కొట్యాల గ్రామ శివారు లో గంజాయి త్రాగుతూ అమ్ముతారని విశ్వసనీయమైన సమాచారం ప్రకారం ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బందితో వెళ్లి ఐదుగురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ మరియు గంజాయి విక్రయిస్తూ ఉన్నారు, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించి వారి వద్ద నుండి గంజాయి 920 గ్రాములు, మరియు నగదు డబ్బులు 33,000/- 2 మోటరసైకిల్ లు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ములుగు ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు గ్రామాలలో మండల కేంద్రంలో పరిశ్రమలలో ఎవరైనా అక్రమంగా గంజాయి అమ్మిన మరియు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు లేదంటే ములుగు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు గంజాయి ఇతర మత్తు పదార్థాలను సహమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను గమనిస్తూ ఉండాలని తెలిపారు వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

నిందితుల వివరాలు

1 సారా నవీన్ తండ్రి కృష్ణ, వయస్సు: 21 సంవత్సరాలు, కర్కపట్ల గ్రామం, మర్కూక్ మండలం,

2 కేతావత్ సంజయ్ కుమార్ తండ్రి శంకర్ నాయక్, వయస్సు: 20 సంవత్సరాలు, జలాల్‌పూర్, మునీరాబాద్,బొమ్మలరామారం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా

3 సోమాజిపల్లి తండా, కార్తీక్ తండ్రి రాములు ఏ బి



బాలయ్య, వయస్సు: 20 సంవత్సరాలు,, అహ్మద్‌గూడ గ్రామం మరియు మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,

4 సారా అశోక్, తండ్రి సారా జంగీర్ బాబు, వయస్సు: 20 సంవత్సరాలు, కరకపట్ల గ్రామం, మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా,

5 సారా సుధాకర్ తండ్రి భీములు, వయస్సు:23 సంవత్సరాలు, కరకపట్ల గ్రామం మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకు చర్యలు చేపట్టాలి

**ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సింగరేణి సిఎండి ఎన్ బలరాం (ఐఆర్ఎస్)గారికి వినతిపత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు**

తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 07 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరులో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకు చర్యలు చేపట్టాలనీ కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం నాడు పీకే ఓసి పర్యటనకు విచ్చేసిన సింగరేణి సిఎండి ఎన్ బలరాం (ఐఆర్ఎస్)గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు గత సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన వార్షిక లాభాల నుండి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతిగా ఐదు వేల రూపాయలు చెల్లించి కాంట్రాక్ట్ కార్మికుల మనసులు గెలుచుకున్నందుకు బలరాం గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకోవడంతో పాటు కృతజ్ఞతాపూర్వకంగా శాలువాతో సత్కరించి గౌతమ బుద్ధుని చిత్రపటం బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా తమ విజ్ఞప్తిని మన్నించి గైర్ హాజరు కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ విధింపులో ఆంక్షలు సడలించినందుకు కూడా ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటిన ఈ సమయంలో కాంట్రాక్ట్ కార్మికులకు వస్తున్న ఈ జీతాలతో కుటుంబాలను వెళ్లదీయడం చాలా కష్టంగా ఉందని దయచేసి రాష్ట్ర ప్రభుత్వ జీవో లేదా హై పవర్ కమిటీ వేతనాలు ఏదో ఒకటి కాంటాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. హై పవర్ కమిటీ వేతనాల చెల్లింపుకు చర్యలు చేపట్టాలి, ప్రతి నెల ఏడవ తేదీ నాటికల్లా నిబంధనల ప్రకారం కాంటాక్ట్ కార్మికుల బ్యాంకు ఖాతాలలో సింగరేణి యాజమాన్యం వేతనాలు జమ చేయాలి,ఈఎస్ఐ వైద్య సౌకర్యంతో పాటు విద్య, వైద్యం, సోషల్ సెక్యూరిటీ కై భీమా పథకాలు అమలు చేయాలి,సింగరేణి లో ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి ,విధి నిర్వహణలో కాంటాక్ట్ కార్మికులు గాయాలు పాలైతే వారు కోలుకునే వరకు మెరుగైన వైద్యంతోపాటు వేతనం చెల్లించాలి, బెల్ట్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికులను, భారీ యంత్రాల ట్రాక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి ,ఓబి వర్కర్లకు సెంట్రల్ జిఓ ప్రకారం వేతనాలు చెల్లించాలి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి , ప్రైవేటు కన్వినెన్స్ వాహన డ్రైవర్లకు సి ఎం పి ఎఫ్ తప్పకుండా అమలు చేయాలి, సింగరేణి భూ నిర్వాసితులకు స్థానికులకు కాంట్రాక్ట్ కార్మికులుగా ఉపాధి కల్పించాలనే సర్క్యులర్ ఖచ్చితంగా అమలు చేయాలి , ఈ సంవత్సరం మార్చి వరకు సి ఎం పి ఎఫ్ జమ వివరాల పాస్ బుక్ లు అందజేయాలి ,సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న మెషిన్ మేస్త్రీలను కార్పెంటర్లను, ప్లంబర్ మేస్త్రీలను పంపు ఆపరేటర్లను స్కిల్ వర్కర్లుగా గుర్తించాలి.సింగరేణి సంస్థకు ఇరవై నాలుగు-ఐదు సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులతో మమేకమై వారిని ఎంతగానో ప్రోత్సహించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు ఎంతగానో కృషిచేసిన బలరాం గారి దార్శనికతకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మి నరసయ్య,రావులపల్లి ముత్తమ్మ, సీత, కలమ్మ, కళావతి, పాయం రేణుక, వెంకట రమణ, తులసి, శైలజ, రాజేశ్వరి, వసంత, ప్రదీప్, ధనుష్ వంశీ కిరణ్, శ్రావణ్, జగదీష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.





# పినపాక పట్టినగర్ లో జెండా పండుగ



**ఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం**

తొలిఅడుగు, బూర్గంపాడు, ఏప్రిల్ 07 : బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టినగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు విచ్చేసి పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం పార్టీని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఏ పార్టీకి లేనివిధంగా ప్రజల ఆదరణ లభించింది పార్టీ కార్యకర్తలతోనే ఆధారపడిన భారతీయ జనతా పార్టీ ఇది అని అన్నారు భద్రాద్రి జిల్లాలో ప్రతి కార్యకర్త కష్టపడి తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి తీసుక వచ్చే విధంగా మన వంతుగా ఈ జిల్లాలో కష్టపడి పని చేయాలి అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ లో పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోత్ బాలు నాయక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చుక్కపల్లి బాలాజీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్య వెంకట్ జిల్లా నాయకులు కేసగాని శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు గడ్డం సతీష్ యువమోర్చా నాయకులు బానోత్ వెంకటేష్ దుప్పటి సురేష్ బుద్ధ ధర్మరాజు కోడెబోయిన రవి పటేల్ సీనియర్ నాయకులు షేక్ బాబులాల్ రెంటాల నాగేశ్వరరావు యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పాదయాత్ర కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

**- మూడు రోజులలో దీక్షా శిబిరం వద్ద స్పష్టమైన ప్రకటన చేస్తామని ధర్నా వద్దకు వచ్చి ప్రకటించిన అధికారులు**

**- ఈ నెల 11 వరకు స్పష్టమైన ప్రకటన చేయకుంటే నేషనల్ హైవే ను వందలాది మంది ప్రజలతో దిగ్బంధిస్తాం**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు**

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 07 : జనగామ: జిల్లా కేంద్రంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్ పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ సిపిఎం దీక్షల శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వందలాది మంది సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాదయాత్ర నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా కళాకారులు డప్పు చప్పులు కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నారు పాదయాత్రను సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు జెండా ఊపి ప్రారంభించారు

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా సిపిఎం శ్రేణులు ఎర్రజెండాలతో కలెక్టరేట్ ప్రాంతాన్ని ఎరుపెక్కించారు ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సంబంధిత ఎన్ హెచ్ అధికారులతో ధర్నా వద్ద మాట్లాడించారు ఎన్ హెచ్ అధికారులు మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉండడంతో సిపిఎం శ్రేణులు తీవ్రంగా మండిపడ్డారు దీంతో జిల్లా కలెక్టరేట్ చాంబర్ లో ఉన్న జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఇతర ఉన్నతాధికారులతో సిపిఎం ప్రతినిధి బృందం చర్చలు జరిపింది దీంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించుకొని మూడు రోజులలో సిపిఎం చేపట్టిన దీక్షా శిబిరం వద్దకు వచ్చి ప్రకటన చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు ఈ విషయాన్ని ధర్నా శిబిరం వద్ద ఎన్ హెచ్ ఏఈ వెంకటేష్ ప్రజల సమక్షంలో మాట్లాడి తెలియజేశారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ అధికారుల అనాలోచిత నిర్ణయం ఫలితంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద 72 రోజుల నుండి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రమంలో సంబంధిత ప్రభుత్వ ఉన్నత అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే ఎంపీలకు తెలియజేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు నేషనల్ హైవే అథారిటీ డిఈ బాధ్యతారాహిత్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా మాట్లాడడం మానుకోవాలన్నారు ప్రమాద స్థలం అని గుర్తించినప్పుడు ఆలోచించుతామని మాట్లాడడం సమంజసం కాదన్నారు ప్రజలు చనిపోతేనే ప్రమాద స్థలమని గుర్తిస్తారా అని నిలదీశారు నిత్యం రద్దీగా వివిధ గ్రామాలకు లింకు రోడ్డుగా ప్రధాన రహదారిగా ఉన్నటువంటి ఈ రోడ్డు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని సుమారు పదివేల మంది ప్రజలకు అండర్ పాస్ బ్రిడ్జి ఉపయోగపడుతుందన్నారు అభివృద్ధి ప్రజలకు ఉపయోగపడేలా తగిన ప్రణాళిక రూపొందించాలి జాతీయ రహదారులు నిర్మాణం చేస్తున్నప్పుడు స్థానిక ప్రజలకు ఆటంకం లేకుండా రోడ్లు నిర్మాణం చేసేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు బాధ్యతారాహిత్యంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని సంబంధిత అధికారులు వాస్తవాలను గ్రహించాలని అన్నారు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగేంతవరకు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అంతవరకు సిపిఎం పార్టీ ప్రజా ఆందోళనలు కొనసాగుతాయని పేర్కొన్నారు ఈనెల 11 వరకు దీక్షా శిబిరం వద్దకు వచ్చి జిల్లా ఉన్నత అధికారులు స్పష్టమైన ప్రకటన చేయకపోతే జాతీయ రహదారిని వందలాది మందితో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ బోడ నరేందర్ భూక్య చందు నాయక్ చిట్యాల సోమన్న ఎండి అజారుద్దీన్ బిట్ల గణేష్ సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బాల్నే వెంకటమల్లయ్య పల్లెర్ల లలిత మంగ బీరయ్య బొట్ల శ్రావణ్ బూడిది ప్రశాంత్ పాము కుంట్ల చందు ధరావత్ మహేందర్ భూనాద్రి వెంకటేష్, ఎర్ర రజిత జయ ఎండి గౌసియా నాజియా మల్లేష్ అంజయ్య యాకయ్య శివ అంజమ్మ పద్మ వసంత నీలిమ మమత సుగుణ హరీష్ సంపత్ ఎల్లయ్య సైదులు విజేందర్ మధు సిద్ధమ్మ పారిజాత రేణుక మానస స్వప్న లావణ్య మతం సాయిప్రసాద్ మల్లేష్ రాజు ఉపేందర్ సుధాకర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.








# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**- సోమవారం జరిగిన ప్రజావాణిలో 155 దరఖాస్తుల స్వీకరణ...**

తొలిఅడుగు, రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 07: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని అని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని,జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 155 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 51, సిరిసిల్ల మున్సిపల్ 09, డి ఆర్ డి ఏకు 36, మున్సిపల్ కమిషనర్ వేములవాడ కు 4, హౌసింగ్ శాఖ 14, ఉపాధి కల్పన శాఖకు 8, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కు 1, పంచాయతీ రాజ్ శాఖకు 15, విద్యాశాఖకు 12, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఎస్పి ఆఫీస్, ఎస్ డీ సీ కి ఒకటి చొప్పున, జిల్లా వైద్యాధికారికి 2 వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీ ఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

వ్యక్తిత్వానికి మచ్చుతునక భగత్ సింగ్

1929 ఏప్రిల్ 8 తేదీన ప్రజారక్షణ, వ్యాపార వివాదల చట్టాల ఆమోదానికి నిరసనగా భగత్ సింగ్, బతుకేస్వర్ దత్‌తో కలిసి కేంద్రీయ విధాన సభ లోకి బాంబులు విసిరారు. భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 – 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడబడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ 'తుపాకులు నాటుతున్నా' అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంట్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. భగత్ సింగ్ వంటి విప్లవకారులను అణచివేయడం కోసం భారత రక్షణ చట్టమును తీసుకు రావడం ద్వారా పోలీసులకు బ్రిటీష్ ప్రభుత్వం మరింత అధికారం కల్పించింది. ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అది ఆమోదితం కానున్న కేంద్ర శాసనసభపై బాంబు పేలుడుకు హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం వ్యూహరచన చేసింది. బాంబు పేలుడుకు భగత్ సింగ్ ప్రయత్నించకుండా మరో ప్రముఖ విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అడ్డుకున్నాడు. అయితే సింగ్ ఆశయాలను అంగీకరించే విధంగా మిగిలిన పార్టీ సభ్యులు ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చారు. శాసనసభ వసారాపై భగత్ సింగ్‌తో పాటు మరో విప్లవకారుడు 8 ఏప్రిల్ 1929న సింగ్, దత్‌లు బాంబు విసిరి, "ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తు పలు కరపత్రాలను వెదజల్లారు. కేంద్ర అసెంబ్లీ ఆవరణలో కరపత్రం విసిరివేత, బాంబు దాడి వల్ల ఏ ఒక్కరూ మరణించడం గానీ గాయపడటం గానీ జరగలేదు. తమ వ్యూహంలో భాగంగా ఉద్దేశ్యపూర్వకంగానే జాగ్రత్తలతో దాడి చేసినట్లు సింగ్, దత్ అంగీకరించారు. బాంబు గాయపరిచేటంత శక్తివంతమైంది కాదని బ్రిటీష్ ఫోరెన్సిక్స్ విచారణాధికారులు కూడా తేల్చిచెప్పారు. వాస్తవానికి బాంబు జనాలకు దూర బాంబు దాడి తర్వాత సింగ్, దత్ ఇద్దరూ లొంగిపోయారు. సింగ్ అరెస్టు అనంతరం శాసనసభ పేలుడుపై విచారణ నేపథ్యంలో జే. పీ. సాండర్స్ హత్య వెనుక ఆయన హస్తంపై బ్రిటీష్ ప్రభుత్వం ఆరా తీసింది. హత్యకు సంబంధించి భగత్ సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లపై అభియోగాలు మోపారు. భారత స్వాతంత్ర్యానికి తన గళాన్ని వినిపించుకునేందుకు న్యాయస్థానాన్నే ఒక ప్రచార వేదికగా మలుచుకోవాలని భగత్ సింగ్ నిర్ణయించుకున్నాడు. హత్యా నేరాన్ని అంగీకరించిన ఆయన విచారణ సమయంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. ఔుతీత్ఖుత్ శీట జుఞవఎబ్ఙశీఅ ాల ాావత్వఅఎవ ాట ఐమ్ఖ్ష్త్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి.

# పేదల కుటబాల్లో ఆనందమే ధ్యేయం





తొలి అడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 07 : కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నిరుపేద కుటుంబాల కళ్ళలో ఆనందం రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజల నుంచి ఊహించని స్పందన కనబడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం పట్టణ పరిధిలోని 13వ వార్డు ఇందిరానగర్ లోని రేషన్ కార్డు లబ్ధిదారుడు పోతుల శ్రీవాణి-శ్రీనివాస్ ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి ప్రణవ్ వెళ్ళారు.ప్రణవ్ రాకతో ఆ కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇన్నేళ్ళుగా తమ ఇంటికి ఎ రాజకీయ నాయకుడు రాలేదని స్వయంగా ప్రణవ్ మా ఇంటికి రావడం ద్వారా నిజమైన పండుగ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వారి కుటుంబంతో సహపంక్తి భోజనం చేశారు.రేషన్ కార్డులో వచ్చిన సన్న బియ్యాన్ని లబ్దిదారులు వంట చేసి ప్రణవ్ కు వడ్డించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని,ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని,ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని అన్నారు.గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్దిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని,ఇప్పుడు రేషన్ షాపులో సన్నబియ్యం కోసం పోటీ పడుతున్నారని,పథకం ప్రవేశపెట్టిన వారం రోజులలోపే 95% మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఉచిత సన్నబియ్యం కొనసాగుతుందని,దేశ చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటూ సంక్షేమ పథకాలైన సన్నబియ్యం,గృహ జ్యోతి,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,500 కే సిలెండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డు లబ్దిదారులకు నెలకు 2500 వరకు ఆదా జరుగుతుందని అన్నారు.ఇలాంటి మంచి పథకాలు కొనసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు.మేము తినే అన్నమే సారు తిన్నారు%ొ% లబ్ధిదారులు శ్రీవాణి%ొ%కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యాన్ని పేదలకు పంచడం ఆనందంగా ఉందని లబ్దిదారురాలు శ్రీవాణి అన్నారు.ఆహ్వానం మేరకు ప్రణవ్ మా ఇంటికి రావడం సంతోషాన్ని కలిగించిందని,మేము తినే అన్నమే ప్రణవ్ కు స్వయంగా వడ్డించామని అన్నారు.గతంలో రేషన్ షాపులో దొడ్డు బియ్యం ఇస్తే అమ్ముకునే పరిస్థితి ఉందని ఇప్పుడు రేవంత్ సర్కార్ లో సన్నబియ్యంతో కడుపు నింపుతున్నారని అన్నారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్లో ప్రమాదవశాత్తు మహిళ మృతి

తొలిఅడుగు, జమ్మికుంట ఏప్రిల్ 07 : మృతురాలు ప్రతిభ రమేష్ గజ్ వయస్సు 46 సంవత్సరాలు నివాసం రాజురా మహారాష్ట్ర తన భర్త రమేష్ కొండ్ గజ్భే కూతురు సాక్షి తమ్ముడు విలాస్ సికింద్రాబాద్ కి దక్షిణ రైలు లో వైద్యం కొరకు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కి వెళ్లుచు మార్గ మధ్యలో జమ్మికుంట రైల్వే స్టేషన్ లో బహుశా అట్టి ట్రైన్ నుండి ప్రమాద వశత్తుగా కింద పడగా చనిపోయినది. మృతురాలికి భర్త ఇద్దరు కూతుర్లు కలరు ఇట్టి కేసును నేను జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం పరిశోధనా చేయుచుచున్నాను.



# వేసవిలో పనస పండు తింటున్నారా..?




తొలి అడుగు, ప్రపంచంలోనే అతిపెద్ద పండుగా పిలువబడే పనసలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పనస తొనలు తినడం వల్ల ఎన్నో రకాల వ్యాధులు దూరమవుతాయి. దీని వాసన, తొనల రుచి మనలో తినాలన్న కోరికను పెంచుతాయి. పనస తొనల్లో ఫైబర్, విటమిన్ ఎ, సీ పొటాషియం, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, ప్రొటీన్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు పనసపండు తొనలను తినకపోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. పనసలో క్యాలరీలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువ. దీనివల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. పనసకాయ వేసవిలో తింటే జీర్ణ సమస్యలు, విరేచనాలు, ఉబ్బరం వస్తాయి. కొందరికి పనసకాయ తింటే అలెర్జీ వస్తుంది. దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటాయి. డయాబెటిస్ పేషెంట్లు కూడా పనస పండును తినకపోవడం మంచిది. పనసలో చక్కెర శాతం ఎక్కువ. కాబట్టి డయాబెటిస్ ఉన్నవాళ్లు జాగ్రత్తగా తీసుకోవాలి. సర్జరీకి ముందు, తర్వాత పనస తినకూడదు. తింటే విరేచనాలు, జీర్ణ సమస్యలు వస్తాయి. కిడ్నీ సమస్యలు ఉంటే పనస తినకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువ. దీనివల్ల సమస్య పెరుగుతుంది. పనసపండు తినడం వల్ల గర్భస్రావం అయ్యే అవకాశాలు ఉంటాయట. అందుకే గర్భిణులు తినకూడదు. అలాగే బిడ్డకు పాలిచ్చే తల్లులు కూడా తినకూడదు. ఈ విషయంలో తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి. పనస పండులో ఉండే పొటాషియం కిడ్నీ సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంటుంది. అందుకే మూత్రపిండాల సమస్యతో బాధపడేవారు పనసపండును తినకూడదు. పనస తొనలను అతిగా తింటే జీర్ణం కావడం కష్టం. దీని వల్ల కడుపు నొప్పి, ఇతర ఉదర సంబంధ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొందరు తరచుగా అలర్జీల బారిన పడుతుంటారు. వీరు పనస పండును తింటే ఈ లక్షణాలు మరింత పెరిగే అవకాశం ఉంది. శ్వాస సమస్యలతో ఇబ్బందిపడేవారు కూడా ఈ ఫలానికి దూరంగా ఉండటం మంచిది. అందుకే ఆరోగ్యంగా ఉన్నవారైనా సరే వీటిని మితంగా తినడం మంచిది.

# ఖాళీ కడుపుతో వ్యాయామం చేస్తున్నారా..?

తొలిఅడుగు, ఆరోగ్యం : ఈ మధ్య కాలంలో ఖాళీ కడుపుతో చేసే వ్యాయామం (ఫాస్టెడ్ కార్డియో) పాపులర్ అయింది. ఉదయం తినకుండానే వ్యాయామం చేస్తే శరీరంలో కొవ్వు వేగంగా కరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. కానీ ఈ పద్ధతిలో కొన్ని జాగ్రత్తలు అవసరం. ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు.. బరువు తగ్గాలని చూసేవారు తరచూ వ్యాయామం చేస్తారు. ఇలా వ్యాయామం చేసే పద్ధతుల్లో ఇటీవల ఫాస్టెడ్ కార్డియో అనే కొత్త విధానం పాపులర్ అయ్యింది. ఉదయం నిద్రలేచిన వెంటనే లేదా చాలా సేపు తినకుండా ఉన్న తర్వాత చేసే వ్యాయామం. ఖాళీ కడుపుతో చేసే వ్యాయామం వల్ల శరీరానికి ఉపయోగాలు ఉంటాయని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. మన శరీరం సాధారణంగా ఆహారం తిన్న తర్వాత అందులోని కార్బోహైడ్రేట్లు, ముఖ్యంగా గ్లూకోజ్‌ను శక్తిగా మార్చుతుంది. కానీ ఎక్కువసేపు తినకుండా ఉన్నప్పుడు శరీరంలో గ్లూకోజ్ నిల్వలు తక్కువగా ఉంటాయి. అప్పుడు శరీరం శక్తి కోసం కొవ్వు నిల్వలను వాడుతుంది. ఖాళీ కడుపుతో వ్యాయామం చేస్తే శరీరానికి తినడానికి ఏం ఉండదు కాబట్టి.. అవసరమైన శక్తిని తీసుకోవడానికి నేరుగా దాచిన కొవ్వును ఉపయోగించడం ప్రారంభిస్తుంది. అలా చేయడం వల్ల శరీరంలోని కొవ్వు తగ్గడంలో సహాయపడుతుంది.ఖాళీ కడుపుతో వ్యాయామం చేసినప్పుడు గ్లూకోజ్ స్థాయి తక్కువగా ఉండడం వల్ల శరీరం ప్రత్యక్షంగా కొవ్వును శక్తిగా మార్చుతుంది. అలా బరువు తగ్గడం వేగంగా జరుగుతుంది. కొంత మందికి ఇది శక్తివంతమైన పద్ధతిగా మారుతుంది. చాలా మంది ఈ పద్ధతిని బరువు తగ్గే ప్రయోజనాల కోణంలో అనుసరిస్తున్నారు. ఇన్సులిన్ అనేది మన శరీరంలోని షుగర్ స్థాయిని నియంత్రించే హార్మోన్. ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థంగా ఉపయోగించడానికి సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ వంటి జీవన శైలి సమస్యలను నివారించడంలో ఉపయోగపడుతుంది. అలాగే ఇది మెటబాలిజంను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

కొన్ని పరిశోధనలు సూచిస్తున్నదాని ప్రకారం ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల శరీర ఓర్పు మెరుగవుతుంది. శరీరం శక్తి కోసం కొవ్వునే ఉపయోగించడానికి అలవాటు పడుతుంది. దీని వల్ల ఎక్కువసేపు వ్యాయామం చేయగలగడం సాధ్యమవుతుంది. పరుగు, తేలికపాటి క్రీడలు, సైక్లింగ్ వంటి శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పనుల్లో ఇది ఉపయోగపడుతుంది.ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం కొన్ని సందర్భాల్లో అందరికీ సరిపోదు. కొంతమందికి ఇది తలనొప్పి, తలతిరగడం, నీరసం వంటి సమస్యలకు కారణం అవుతుంది. శరీరం తక్కువ శక్తితో ఉండే సమయంలో వ్యాయామం చేయడం వల్ల అలసటగా ఉండొచ్చు. ముఖ్యంగా దీర్ఘకాలిక అనారోగ్యం ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. ఈ పద్ధతిని మొదలుపెట్టే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయం నిద్రలేచిన తర్వాత తినకుండానే చేసే వ్యాయామం ఫాస్టెడ్ వ్యాయామం కిందకి వస్తుంది. ఈ సమయంలో శరీరంలోని గ్లూకోజ్ స్థాయి తక్కువగా ఉంటుంది. ఎలాగైనా మొదట నిదానంగా ప్రారంభించాలి. ప్రథమ దశలో తక్కువ సమయం వ్యాయామం చేసి శరీర స్పందన ఎలా ఉందో చూసుకోవాలి. శరీరం అలవాటయ్యాక క్రమంగా సమయం పెంచుకోవచ్చు. నీటిని మాత్రం తగినంతగా తీసుకోవాలి.




# పతి రోజూ టీ ఎలా తాగుతున్నారు..?



తొలి అడుగు, చాలా మంది పేపర్ కప్పుల్లో టీ తాగడం అలవాటుగా మార్చుకున్నారు. కానీ ఇది ఆరోగ్యానికి మంచిదా అన్నదే ప్రశ్న. ఐఐటీ ఖరగ్‌పూర్ పరిశోధకులు తెలిపిన వివరాల ప్రకారం, పేపర్ కప్పుల్లో ఉండే మైక్రోప్లాస్టిక్‌లు మన శరీరానికి హానికరం కావొచ్చు. ఇది తెలిశాక మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఐఐటీ ఖరగ్‌పూర్ పరిశోధకులు చెబుతున్న దాని ప్రకారం పేపర్ కప్పులో వేడి టీ తాగడం మన ఆరోగ్యానికి హానికరం కావొచ్చు. ఎందుకంటే వేడి ద్రవం వల్ల పేపర్ కప్పు లోపల ఉండే చిన్న ప్లాస్టిక్ పొర క్షీణించి మైక్రోప్లాస్టిక్‌లు నీటిలో కలిసిపోతాయి. పేపర్ కప్పులు చూస్తే అవి కాగితంతో తయారు చేసినట్లే కనిపిస్తాయి. కానీ వాటి లోపల బాగా పలుచటి ప్లాస్టిక్ లేదా కో-పాలిమర్ ఫిల్మ్ ఉంటుంది. ఇది ద్రవం బయటకు రాకుండా నిలిపేలా సహాయపడుతుంది. అయితే వేడి ద్రవం ఆ ప్లాస్టిక్‌ను కరిగించి ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలను విడుదల చేస్తుంది. ఈ అధ్యయనాన్ని ఐఐటీ ఖరగ్‌పూర్‌లో వైద్యులు నిర్వహించారు. వారు 85డిగ్రీల నుండి 90డిగ్రీల వరకు ఉండే వేడి నీటిని పేపర్ కప్పులో 15 నిమిషాలు ఉంచి ఆ తర్వాత నీటిలో ఉన్న సూక్ష్మ-ప్లాస్టిక్‌లను పరిశీలించారు. ఇది భారతదేశంలో మొట్టమొదటి అధ్యయనం. వైద్యులు చెప్పినదాని ప్రకారం.. ఒక టీ కప్పులో సగటున 25,000 సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు ఉంటాయి. ఒక వ్యక్తి రోజుకు మూడుసార్లు పేపర్ కప్పులో టీ తాగితే.. దాదాపు 75,000 మైక్రోప్లాస్టిక్‌లు మింగుతున్నట్లు అవుతుంది. వీటి పరిమాణం మన కళ్లకు కనబడదు.. కానీ శరీరానికి హానికరం. వైద్యులు రెండు పద్ధతుల్లో పరీక్షలు చేశారు. మొదట వేడి నీటిని పేపర్ కప్పులో పోసి 15 నిమిషాలు అలాగే ఉంచారు. తర్వాత ఆ నీటిని పరిశీలించారు. రెండవసారి.. పేపర్ కప్పును మొదట గోరువెచ్చని నీటిలో ముంచి తరువాత లోపల ఉండే ఫిల్మ్‌ను తీసి మళ్లీ వేడి నీటిలో ఉంచారు. ఈ ప్రక్రియ వల్ల ప్లాస్టిక్‌లో జరిగిన మార్పులను గుర్తించారు. అధికంగా ప్రజలు టీ తీసుకున్న తర్వాత 15 నిమిషాల లోపే తాగేస్తారని ఒక సర్వేలో తేలింది. అందుకే ఈ సమయం అంత ముఖ్యమైంది. అదే సమయంలో ద్రవం గరిష్ట ఉష్ణోగ్రత వద్ద ఉంటుందని పరిశోధకులు పేర్కొన్నారు.ఈ సూక్ష్మ ప్లాస్టిక్‌లు తేలికగా రసాయనాల్ని ఇముడ్చుతాయి. ఇందులో క్రోమియం, కాడ్మియం, పల్లాడియం వంటి విషపూరిత లోహాలు కూడా ఉండొచ్చు. ఇవి మన శరీరంలోకి వెళ్ళిన తర్వాత జీర్ణ వ్యవస్థను దెబ్బతీసే ప్రమాదం ఉంది. కొన్ని సమయాల్లో దీని ప్రభావం తీవ్రమవుతుంది. వైద్యులు మాట్లాడుతూ.. మట్టితో చేసిన గ్లాస్ లు వంటి సంప్రదాయ వస్తువులు ఇటువంటి డిస్పోజబుల్ కప్పులకు మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయని చెప్పారు. ప్లాస్టిక్‌కు బదులుగా వేరే వస్తువులను వాడటం పర్యావరణానికి మంచిదే కానీ.. ఆ ప్రత్యామ్నాయ పదార్థం మన ఆరోగ్యానికి నిజంగా సురక్షితమా అనే విషయం ముందుగా తెలుసుకోవాలి.

# రోజూ స్నానం చేయడం ఆరోగ్యానికి మంచిదేనా..?

తొలి అడుగు, ప్రతిరోజూ స్నానం చేయాలా వద్దా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. తాజాగా నిర్వహించిన అధ్యయనంలో దీనికి సంబంధించి ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. రోజూ స్నానం చేయడం వల్ల చర్మానికి నష్టం జరుగుతుందా..? లేక ఆరోగ్యానికి మేలా..? చాలా మందికి ప్రతి రోజు స్నానం చేయడం అలవాటు. ఉదయాన్నే ఫ్రెష్‌గా మొదలవ్వాలంటే గానీ, సాయంత్రం విశ్రాంతిగా ఉండాలంటే గానీ షవర్ వేద్దాం అనిపిస్తుంది. కానీ ప్రతిరోజూ స్నానం చేయడం నిజంగా అవసరమా..? ఇంతకముందు దీన్ని కొంతమంది తప్పుగా భావించేవారు.నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఒక తాజా అధ్యయనం కొన్ని కొత్త విషయాలను వెల్లడించింది. స్నానం చేసే విధానం, ఎంత తరచుగా చేయాలి అనే విషయంలో చాలా మందిలో ఉన్న నమ్మకాలను ఈ పరిశోధన పరిశీలించింది. ఆరోగ్యంగా ఉండే చర్మం కోసం వాస్తవంగా ఏం అవసరమో ఇందులో స్పష్టంగా చెప్పబడింది.చర్మం మీద సహజ నూనెలు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాపాడతాయి. కానీ రోజూ స్నానం చేస్తే ఇవి పోతాయి. అలాగే మన శరీరంపై ఉపయోగపడే బ్యాక్టీరియా కూడా పోవచ్చు. ఇలా అయ్యే చర్మం పొడిబారే అవకాశముంది. పైగా పగుళ్లు రావచ్చు. అప్పుడు ప్రమాదకరమైన బ్యాక్టీరియా లోపలికి వెళ్ళే అవకాశం ఉంటుంది. ఫలితంగా ఇన్‌ఫెక్షన్లు, ఎక్జిమా, సోరియాసిస్ వంటివి పెరగవచ్చు. నీటిలో ఎక్కువసేపు గడిపితే చర్మం ఎక్కువగా పొడిబారుతుంది అని తాజా అధ్యయనంలో పేర్కొన్నారు. షవర్ తీసుకునే సమయం తక్కువగా ఉండటం మంచిది. వేడి నీటికి బదులు చల్లటి నీటితో శుభ్రం చేసుకోవడం చర్మానికి మంచిది. స్నానం సమయంలో వాడే కొన్ని పదార్థాలు కూడా హానికరం కావచ్చు. ఉదాహరణకు మిథైలిసోథియాజోలినోన్, సల్ఫేట్లు, పారాబెన్లు వంటి రసాయనాలు చర్మానికి సమస్యలు కలిగించవచ్చు. ఇవి అలెర్జీలు వంటి సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. అందుకే సాధారణ సబ్బుల బదులు మృదువైన క్రీమ్‌లను ఉపయోగించడం ఉత్తమం. ఈ అధ్యయనంలో 438 మంది ఎక్జిమా ఉన్నవారిని తీసుకున్నారు. వారిని రెండు గ్రూపులుగా చేశారు. ఒక గ్రూప్ రోజూ స్నానం చేసింది. మరో గ్రూప్ వారానికి కొన్ని సార్లు మాత్రమే స్నానం చేసింది. అధ్యయనం తరువాత రెండు గ్రూపుల మధ్య పెద్ద తేడా ఏమీ కనిపించలేదు. ఎవరి చర్మం ఎక్కువగా పొడిబారలేదని.. ఎక్జిమా లక్షణాల్లో గణనీయమైన మార్పులు లేవని తేలింది. ఇంతకు ముందు రోజూ స్నానం చేయొద్దని చెప్పేవారు. కానీ ఈ అధ్యయనం వాళ్ల అభిప్రాయాన్ని మార్చింది. చర్మానికి పెద్దగా నష్టం లేకుండా రోజూ స్నానం చేయొచ్చని ఫలితాలు చూపించాయి. ప్రత్యేకించి ఎక్జిమా ఉన్నవారు కూడా రోజూ స్నానం చేయవచ్చు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# ఇలాంటి క్లైమాక్స్ ఇప్పటి దాకా ఎక్కడా రాలేదు



తొలిఅడుగు, సినిమా: నందమూరి కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి మీద ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. అమిగోస్, డెవిల్ సినిమాలు నిరాశపరిచాక.. బాగా టైం తీసుకుని ఈ మూవీ చేశాడు ఈ నందమూరి హీరో. కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి రూపొందించిన ఈ చిత్రం.. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కొన్ని వారాల ముందు వరకు ఈ సినిమాకు పెద్దగా బజ్ లేదు కానీ.. టీజర్ రిలీజయ్యాక ఒక్కసారిగా హైప్ వచ్చింది. ఇప్పుడు మంచి అంచనాల మధ్య సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కళ్యాణ్ రామ్.. ఇంకా హైప్ పెంచే స్టేట్మెంట్ ఇచ్చాడు.ఇందులో 20 నిమిషాల పాటు సాగే క్లైమాక్స్ అద్భుతంగా ఉంటుందని.. ఇప్పటిదాకా తెలుగు సినిమాల్లో ఇలాంటి క్లైమాక్స్ రాలేదని అతను ఘంటాపథంగా చెప్పాడు. అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో మేజర్ హైలైట్ ఏంటి యాంకర్ సుమ అడగ్గా.. ఇప్పుడీ మాట చెప్పొచ్చో లేదో.. ఈ స్టేట్మెంట్ ఇస్తే ఓవర్ కాన్ఫిడెన్స్ అనుకుంటారో ఏమో తెలియదు. కానీ సినిమాలో చివరి 20 నిమిషాలు హైలైట్‌గా ఉంటుంది. ఇలాంటి క్లైమాక్స్ మన ఇండస్ట్రీలో ఇంత వరకు రాలేదని కచ్చితంగా చెప్పగలను. ఇలాంటి సన్నివేశాలు మీరు ఇప్పటిదాకా చూసి ఉండరు. క్లైమాక్స్ చూశాక ప్రేక్షకులు కదిలిపోతారు. తల్లిని ప్రేమించే ప్రతి ఒక్కరి కళ్లల్లో నీళ్లు తిరుగుతాయి. నేను ఇంత వరకు ఇలాంటి కథ చేయలేదు అని కళ్యాణ్ రామ్ తెలిపాడు. ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ తల్లి పాత్రలో విజయశాంతి నటించిన సంగతి తెలిసిందే. ఆమెది పోలీసాఫీసర్ పాత్ర. కొడుకు చట్టానికి వ్యతిరేకంగా పని చేస్తుంటే.. అతణ్ని పట్టుకోవడానికి ప్రయత్నించే పాత్ర తనది. ఈ కాన్ఫ్లిక్ట్ పాయింటే సినిమాలో హైలైట్‌గా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ సరసన బాలీవుడ్ భామ సయీ మంజ్రేకర్ నటించింది.



# 8న ముంబైలో ట్రైలర్ లాంచ్

తొలిఅడుగు, సినిమా తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ అప్‌డేట్‌తో వచ్చారు. ఓదెల2 థియేట్రికల్ ట్రైలర్ ఈ నెల 8న ముంబైలో జరిగే అద్భుతమైన ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ కానుంది. కోర్ టీమ్ హాజరు కానున్న ఈ కార్యక్రమంలో టీమ్ తెలుగు, హిందీ ట్రైలర్‌లను లాంచ్ చేయనుంది. ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో జరిగింది. టీజర్‌ను కుంభమేళాలో లాంచ్ చేశారు. ఇప్పుడు, ట్రైలర్‌ను లాంచ్ చేయడానికి మేకర్స్ ముంబైని ఎన్నుకున్నారు. ఏప్రిల్ 17న థియేటర్లలో విడుదల కానున్న ఓదెల 2 ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటిగా నిలుస్తుంది. తమన్నా భాటియా నాగ సాధువుగా అద్భుతంగా నటించి పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోశారు. హెబ్బా పటేల్, వసిష్ట ఎన్ సింహా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.ఓ

# పూరి–సేతుపతి సినిమాలో టబు

తొలిఅడుగు, సినిమా లైగర్, డబుల్ ఇస్మార్ట్ చిత్రాలతో డబుల్ షాక్ తిన్నాడు సీనియర్ డైరెక్టర్ పూరి జగన్నాథ్. ఈ దెబ్బతో ఆయనకు సినిమా చేయడానికి టాలీవుడ్ హీరోలు భయపడే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు ఎంత వైభవం చూసినా సరే.. ప్రస్తుతం ఆయన ఫామ్ చూసి హీరోలు భయపడ్డంలో ఆశ్చర్యమేమీ లేదు. ఈ స్థితిలో పూరి కొత్త స్క్రిప్టులు రెడీ చేసుకుని వేరే ఇండస్ట్రీల హీరోలను కలవడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలోనే తమిళ విలక్షణ నటుడు విజయ్ సేతుపతి ఈ సీనియర్ డైరెక్టర్‌తో సినిమా చేయడానికి ఓకే చెప్పాడు.ఇది తమిళ ఇండస్ట్రీలో చాలామందికి నచ్చకపోయినా సేతుపతి మాత్రం ఈ చిత్రం మీద ధీమాగానే ఉన్నాడు. ఈ చిత్రానికి నిర్మాతలుగా పూరి, చార్మి లే వ్యవహరించనున్నారు. ఇప్పుడు కాస్ట్ అండ్ క్రూ ఎంపిక పనిలో బిజీ అయ్యాడు పూరి. ఈ ప్రాజెక్టుకు ఒక క్రేజీ అడిషన్ తోడైనట్లు తాజా సమాచారం. బహు భాషా చిత్రాలతో దేశం గర్వించదగ్గ నటీమణుల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్న టబు ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర చేయబోతోంది. టబు మాత్రమే చేయదగ్గ పాత్ర ఇదట. పూరి తన పాత్రను డిజైన్ చేసిన తీరు, కథ నచ్చి ఆమె ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నారు. టబు చేస్తోందంటే ఈ సినిమాకు పాన్ ఇండియా అప్పీల్ వచ్చేసినట్లే. ఇటు సేతుపతి, అటు టబు లాంటి పెర్ఫామర్లు ముఖ్య పాత్రలు పోషిస్తే సినిమాకు వచ్చే క్రేజే వేరుగా ఉంటుంది. ఈ చిత్రంలో సేతుపతి బిచ్చగాడి పాత్రను చేస్తున్నాడట. వ్యవస్థ మీద సెటైర్లతో హార్డ్ హిట్టింగ్‌గా ఈ సినిమా ఉంటుందని సమాచారం. ఈసారి పూరి పూర్తి స్క్రిప్టు రెడీ చేయలేదు. బేసిక్ ఐడియా మాత్రమే ఆయనది. ఇద్దరు కొత్త రచయితలు దాన్ని పకడ్బందీ స్క్రిప్టుగా మార్చారు. వచ్చే నెలలోనే ఈ సినిమా సెట్స్ మీదికి వెళ్లనుందని సమాచారం.



# మేమిద్దరం ఒకేదానికి కట్టుబడి ఉంటాం




తొలిఅడుగు, ఐపిఎల్ 2025లో భాగంగా సోమంవారం ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడేందుకు సిద్ధమయ్యాయి. ఈ హైప్రొఫైల్ క్లాష్ కోసం క్రికెట్ అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడాడు విరాట్ కోహ్లీ. గత 15 ఏళ్లుగా తమ మధ్య ఉన్న స్నేహబంధం, అనుభవాలు, పరస్పర గౌరవం గురిం చి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. 'ఎక్కువ కాలంగా ఒకరితో పాటు కలిసిఆడుతున్నప్పుడు, ఆటపైమనకున్న అవగాహనను ఒకరితో మరొకరు పంచుకుంటూ, నేర్చుకుంటూ ఉంటాం. పైగా ఒకే సమయంలో కెరీర్‌లో ఎదుగుతున్నప్పుడు, ఇలాంటి అనుబంధం చాలా స హజంగా ఏర్పడుతుంది. ఆ సమయంలో ఎన్నో సందేహాలు, ప్రశ్నలు మనం కలిసిచర్చించుకుంటాం. జట్టు నాయకత్వం వహించే విషయం లో మేము చాలా దగ్గరగా కలిసిపని చేశాం. ఎప్పుడూ ఆలోచనలు చ ర్చించేవాళ్లం. మేమిద్దరం ఎక్కువగా ఒకేదానికి కట్టుబడి ఉండేవాళ్లం. కలిసి ఉండేవాళ్లం. దాంతో ఇద్దరి మధ్య నమ్మకం ఏర్పడింది. అదే జట్టు కోసం మరింత పనిచేయాలనే స్ఫూర్తినిచ్చింది' అని అన్నాడు విరాట్.

# ముంబయి ఇండియన్స్‌కు గుడ్ న్యూస్..




తొలిఅడుగు, ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీకి గుడ్ న్యూస్. ఆ ఫ్రాంచైజీ స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా జట్టుతో కలిశాడు. సోమవారం బెంగళూరుతో జరిగే మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడని ముంబయి హెడ్ కోచ్ మహేల జయవర్ధెనె వెల్లడించాడు. 'ఆర్సీబీతో మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడు. ఆదివారం ట్రైనింగ్ సెషన్స్‌లో పాల్గొన్నాడు. శనివారం రాత్రి జట్టుతో కలిశాడు' అని జయవర్ధెనె పేర్కొన్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచులు ఆడిన ముంబయి కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించింది. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది. ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే మిగతా 10 మ్యాచుల్లో కనీసం 8 విజయాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ముంబయి పేస్ బౌలింగ్‌ను కెప్టెన్ హార్దిక్ పాండ్యతోపాటు బౌల్ట్, దీపక్ చాహర్ నడిపిస్తున్నారు. ఆసీస్‌తో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్ సందర్భంగా బుమ్రా గాయపడ్డ సంగతి తెలిసిందే.


# గుజరాత్ హ్యాట్రిక్




తొలిఅడుగు, సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లను గుజరాత్ జెయింట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ కట్టడి చేశాడు. టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ట్రివిస్ హెడ్‌లను త్వరగా పెవీలియన్‌కు చేర్చడంలో సఫలమైన సిరాజ్.. ఆ తర్వాత క్రీజ్‌లో నిలదొక్కుకున్న అంకిత్ వర్మతోపాటు సిమ్రన్‌జీత్‌లను ఔట్ చేశాడు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులకే పరిమితమైంది. అనంతరం గుజరాత్ జట్టు 16.4ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి 153పరుగులు చేసి విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(61నాటౌట్), సుందర్(49), రూథర్డ్‌ఫోర్డ్ (35నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు. తొలుత గుజరాత్ బౌలర్లు సిరాజ్‌కి తోడు ప్రసిధ్ కృష్ణ, సాయి కిషోర్ కూడా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 152పరుగులు చేసింది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులే అత్యధిక వ్యక్తిగత స్కోరు. హెన్రిచ్ క్లాసెన్ 27, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 22 నాటౌట్ (9 బంతుల్లో), అనికేత్ వర్మ 18, ఇషాన్ కిషన్ 17 పరుగులు చేశారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (8), అభిషేక్ శర్మ (18) మరోసారి విఫలం కాగా... లోయరార్డర్‌లో వచ్చిన కమిందు మెండిస్ 1 పరుగుకే వెనుదిరిగాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4 వికెట్లతో రాణించాడు. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్‌కు రెండేసి వికెట్లు దక్కాయి.

# రూ. 39.25 కోట్లు ఖర్చు చేస్తే..

# కావ్య నిండా ముంచేసిన ముగ్గురు..



తొలిఅడుగు,: ఐపీఎల్‌లోని ప్రతి ఫ్రాంచైజీ యజమాని తాము ఎంత డబ్బు ఖర్చు చేసినా, అది తమ జట్టుకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని కోరుకుంటారు. అదే క్రమంలో ఖర్చుకు వెనకాడకుండా ప్లేయర్లను కొనుగోలు చేస్తుంటారు. కానీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ ఖర్చు చేసిన డబ్బుకు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఏకంగా రూ. 39.25 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ యజమాని రూ. 39.25 కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసిన ముగ్గురు ఆటగాళ్లు.. ఫ్రాంచైజీ ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, కావ్య మారన్‌కు పెద్ద తలనొప్పి మొదలైంది. గత ఐపీఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫైనల్స్‌కు చేరుకుంది. అయితే, ఫైనల్‌లో కావ్య మారన్ జట్టు ఓడిపోయింది. అయితే, హైదరాబాద్ జట్టు ప్రదర్శనతో అభిమానుల హృదయాలను గెలుచుకుంది. అదే సమయంలో ప్రత్యర్థి జట్ల మనస్సుల్లోనూ ఓ భయాన్ని కలిగించింది. ఇటువంటి పరిస్థితిలో, కొత్త సీజన్‌లో కూడా ఈ జట్టు నుంచి ఇలాంటి ప్రదర్శనను ఆశించారు. కానీ, ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ తప్ప, మిగతా మ్యాచ్‌ల్లో దారుణంగా విఫలమైంది. దీనికి ప్రధాన కారణం జట్టు బ్యాటింగ్ లైనప్. అంచనాలు అందుకోవడంతో ఈ ముగ్గురు ఆటగాళ్లు విఫలమయ్యారు. ఇందులో ముఖ్యంగా కావ్య మారన్ భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసిన ఆ ముగ్గురు ఆటగాళ్ళు ఎక్కువగా నిరాశపరిచారు. ఇందులో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్, భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ ఉన్నారు. గత సీజన్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటే, హెడ్, అభిషేక్‌లను రూ. 28 కోట్లకు రిటైన్ చేసుకుంది. వారిద్దరికీ చెరో రూ. 14 కోట్లు ఇవ్వాలని కావ్య మారన్ నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో, మెగా వేలంలో ఇషాన్ కిషన్ పై రూ. 11.25 కోట్లు ఖర్చు చేశారు. సీజన్‌లో మొదటి మ్యాచ్ తప్ప ఈ ముగ్గురు బ్యాట్స్‌మెన్స్ వరుసగా విఫలమవుతూనే ఉన్నారు. తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ 286 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో ఇషాన్ 106 పరుగుల తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. హెడ్ 67 పరుగులు చేయగా, అభిషేక్ కూడా త్వరగా 24 పరుగులు చేశాడు. ఆ తరువాత, ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లు తరువాతి 4 మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యారు. తరువాతి 4 ఇన్నింగ్స్‌లలో హెడ్ కేవలం 81 పరుగులు మాత్రమే చేశాడు. అభిషేక్, ఇషాన్ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ 4 ఇన్నింగ్స్‌లలో అభిషేక్ 27 పరుగులు చేయగా, ఇషాన్ కేవలం 21 పరుగులు మాత్రమే చేశాడు. ఇటువంటి పరిస్థితిలో కావ్యా మారన్ రూ. 39.25 కోట్లు వృథాగా మారాయని ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు.